(1)

# ఆంధ్రప్రదేశ్‌లో మత రాజకీయాలకు తావుండరాదు
# మత రాజకీయాలు మానండి...

**సర్వమత పెద్దల ఏకాభిప్రాయ ప్రకటన**

– మన రాష్ట్రంలో ఒక మంచి వాతావరణం నెలకొంది. ఎక్కడా మతపరమైన విద్వేషాలు లేవు. మతకల్లోలాలు లేని ఏకైక రాష్ట్రం మనది.

– అన్ని మతాల వారు కలిసి మెలసి జీవిస్తున్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు.. ఇలా అన్ని మతాల వారు ఎవరి ఆచారానికి తగినట్లుగా వారు జీవనం గడుపుతున్నారు. ఎక్కడా మతపరమైన మెజార్టీ, మైనారిటీ అన్న భావన ప్రజల్లో లేదు.

– మారుమూల ప్రాంతాల్లోని ఆలయాల్లో ఇటీవల ఆందోళన కలిగిస్తున్న ఘటనలు, వాటి తర్వాత చేస్తున్న విషపూరిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. ఈ తరహా ధోరణులు ఎంత మాత్రం సబబు కాదు.

–విద్వేషాలు విరజిమ్మేలా వ్యాఖ్యలు చేయడం, ఆ విద్వేషాలను పెంచేలా విమర్శించడం ఏ మాత్రం తగదు. ఈ పని ఎవరు చేసినా ఆమోదయోగ్యం కాదు.

– మత సామరస్యం అనేది భారతీయ సంస్కృతికి వన్నెతెచ్చింది. అలా ఉంటున్నారు కాబట్టే, మన చుట్టుపక్కల దేశాల్లో రాజకీయంగా, సామాజికంగా అస్థిర పరిస్థితులు ఉన్నా... మన దగ్గర మాత్రం సుస్థిర ప్రజాస్వామ్య వ్యవస్థ కనిపిస్తోంది.

– ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దగ్గర ఒకే చోట ఆలయం, దర్గా కలిసి కనిపిస్తాయి.

– ఉర్సు (ముస్లింల ఆధ్యాత్మిక కార్యక్రమం) ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో హిందువులూ హాజరు కావడం ఆనవాయితీగా వస్తోంది.

– అలాగే పీర్ల పండగలో కూడా హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు.

– నెల్లూరు జిల్లాలో బారా షహీద్ దర్గా వద్ద జరిగే రొట్టెల పండగకు కూడా అన్ని మతాల వారు పెద్ద సంఖ్యలో హాజరవుతారు.